

స్పీకర్ 'తమ్మినేని'కి స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు : శాసనసభా స్పీకర్ తమ్మినేని సీతారాం శనివారం నగరానికి వచ్చారు. నగరంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఉన్న స్పీకర్‌ను జాయింట్ కలెక్టర్ రొనంకి కూర్మనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతించారు. స్పీకర్‌ను అధికార పార్టీకి చెందిన నాయకులు కలిశారు.

స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్

పల్లె.. పల్లెలో అభివృద్ధి కోసం అడుగులు..!

పాదయాత్రలకు సిపిఎం సమాయత్తం - మూడు బృందాలు..11రోజులు

నెల్లూరు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పల్లె పల్లెలోనూ పాదయాత్ర ద్వార ప్రజలను కలవడానికి సిపిఎం నేతలు సమాయత్తం అవుతున్నారు. పల్లెలోనూ ప్రజలతో మమేకమై, అక్కడే తిని, పల్లెలోనూ నిద్రించనున్నారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉన్న వనరులు, ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి. ఇంకా ఏం చేయాలనే అవిషయాలను ప్రజల నుంచి నేతలు స్వీకరిం చనున్నారు. అక్టోబర్ 2 నుంచి 13 వరకు మూడు బృందాలు, 11 రోజులపాటు జనంతోనే గడపను న్నారు. పాదయాత్ర పేరుతో చేతులూపుతూ, దండాలు పెడుతూ, భారీ అంగు, అర్భాటాలతో రాజకీయాలు చేయకుండా ప్రజలను కలిపి, మెలిసి, 11 రోజులు వారి కష్ట, సుఖాలు తెలుసుకోనున్నారు. గతంలో సారావ్యతిరేక ఉద్యమంలో భాగంగా పాదయాత్రలు నిర్వహించారు. అనేక పరిశ్రమల కోసం జిల్లాలో పాదయాత్రలు జరిగాయి. సిపిఎం పోరాటాల ఫలితంగానే ప్రజలు అనేక హక్కులు, సదుపాయాలు సాధించుకున్నారనడంలో అతిశయోక్తి లేదు.

సిపిఎం పాదయాత్ర (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

సిపిఎం పాదయాత్రల గురించి ప్రభుత్వం ఆరా తీస్తుంది. ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తున్న సిపిఎం ఎన్నో విజయాలను సొంతం చేసుకుంది. పేదలకు ఇంటి స్థలాలు, పక్కా ఇళ్ల కోసం ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించింది. వైసిపి ప్రభుత్వం 2006లో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున పేద ప్రజలకు ఇంటి స్థలాలు, ఇళ్ల కేటాయించింది. అటు తరువాత వచ్చిన టిడిపి టిడ్కో ఇళ్ల పేరుతో భారీగా నిర్మాణాలు చేసింది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం జగనన్న గృహనిర్మాణాలు పేరుతో ఇంటి స్థలాలు, ఇళ్లు అందజేస్తున్నారు. ఇవి సాధించడానికి సిపిఎం నిర్వహించిన ప్రజా పోరాటాలే నాంది అని ఎవరైనా ఒప్పుకోవాల్సిందే. జిల్లాలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు సాగాయి. అందులో కృష్ణపట్నం పోర్టు నిర్మాణం కోసం పదేళ్ల సుదీర్ఘ పోరాటాలం చేసింది. సాధించుకుంది. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని అదే స్ఫూర్తితో సాగుతోంది. కోవూరు చక్కెర పరిశ్రమలను పునరిద్ధించాలని పోరాటం చేస్తూ, న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. జిల్లా సమాగ్రాభివృద్ధి సిపిఎం నిర్వహించిన పాత్రను జిల్లా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సిపిఎం పోరాటాలను గుర్తు చేసు కుంటున్నారు. సారా వ్యతిరేక ఉద్యమం లోనూ భారీ పోరాటం నిర్వహించి, సంపూర్ణ మద్యపాన నిషేదం సాధించే వరకు సాగింది. జిల్లాలో సిపిఎం నిర్వహిం చిన పోరాటాలు చిరస్థాయిగా ఉన్నాయి.

పల్లె పల్లెకు వడివడిగా అడుగులు..!

సిపిఎం జిల్లా వ్యాపితంగా మూడు చోట్ల నుంచి పాదయాత్రలు నిర్వహిస్తుంది. అక్టోబర్ 2న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నాయకత్వంలో ఒక బృందం ఉదయం 8.30 గంటలకు రామాయపట్నం పోర్టు సందర్శిస్తుంది. అక్కడ చేవూరులో సభ నిర్వహిస్తారు. రావూరు, సాలిపేట, మీదుగా రాత్రికి చాకిచర్ల చేరుకుంటుంది. 3వతేదీ చాకిచర్ల, కందుకూరు, వరకు సాగుతుంది. అక్కడ నుంచి వలేటివారిపాలెం, కొండాపురం, కలిగిరి, జలదంకి, కావలి, దగదర్తి, అల్లూరు, కొడవలూరు, కోవూరు మీదుగా 13వ తేదీ నెల్లూరు చేరుకుంటుంది. 3వతేదీ సీతారామపురం నుంచి రెండో పాదయాత్ర ప్రారంభం అవుతుంది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ నేతృత్వంలో బయల్దేరుతుంది. కృష్ణారెడ్డిపల్లి, ఉదయగిరి, చిలకపాడు, మర్రిపాడు, అనంతసాగరం, లింగం గుంట, వడ్డిపాలెం, మినగల్లు, దేవూరు, వాసిలి, సంగం, దువ్వూరు, జొంగాలిబిట్ట, బుచ్చిరెడ్డిపాలెం, రేబాల, దామరమడుగు, పోతిరెడ్డిపాలెం, వెంకటేశ్వరపురం మీదుగా 13న నెల్లూరు చేరుకుంటుంది. మూడో పాదయాత్ర అక్టోబర్ 6వతేదీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు నాయకత్వం వహిస్తారు. పొదలకూరు మండలంలో విరువూరు నుంచి బయల్దేరుతుంది. అక్కడ నుంచి తాటిపర్తి, పొదలకూరు, బిరదవోలు, వీరంపల్లి, అక్కంపేట, మడమనూరు, మనుబోలు, కాగితాలపూరు, రామదాసు కండ్రిగ, వెంకటాచలం, సర్వేపల్లి, పంటపాలెం, ముత్తుకూరు, నేలటూరు, మల్లిఖార్జునపురం, ఇస్కపాలెం, నరుకూరు, పెద్ద చెరుకూరు, అల్లీపురం, ఎన్‌టిఆర్ నగర్ మీదుగా 13న నెల్లూరు చేరుకుంటుంది. మూడు పాదయాత్రలతో కలిపి 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆపార్టీ రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు. సిపిఎం పాదయాత్రలపై

హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఉన్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జయసూర్య, జస్టిస్ సుబ్బారెడ్డిలను కలెక్టర్ కె.హరినారాయణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో జరుగుతున్న న్యాయాధికారుల వర్క్‌షాపు కార్యక్రమంలో పాల్గొనేందుకు హైకోర్టు న్యాయమూర్తులు నగరానికి విచ్చేశారు.

ఇన్సూరెన్స్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని ప్రోఫోస్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇన్సూరెన్స్ కార్యాలయం నుంచి దట్టమైన పొగలు రావడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సమయంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో పలు రికార్డులు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది.

టి 20 క్రికెట్ పోటీలకు ఎంపి 'వేమిరెడ్డి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 7వ తేదీ నుంచి పోలీసు క్రీడా మైదానంలో నిర్వహించనున్న టి 20 క్రికెట్ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని వైసిపి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని క్రికెట్ పోటీ లీగ్ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. శనివారం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన నివాసంలో కలిసిన లీగ్ కోఆర్డినేటర్ ప్రజ్యూన్.. లీగ్ విశేషాలను ఎంపీగారికి వివరించారు. అనంతరం ప్రజ్యూన్ మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో లీగ్ సీజన్-1 నిర్వహించామని, ప్రస్తుతం సీజన్-2 నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ లేదా జనవరిలో నిర్వహించే నాకౌట్ లో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడాకారులు కూడా పాల్గొంటారని అన్నారు. లీగ్ కోఆర్డినేటర్ ప్రజ్యూన్, ప్రసాద్, శ్యాం, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా పాఠశాలలు, దేవాయాలు, ప్రభుత్వ భవనాలు తదితర గుర్తించిన ప్రధాన కేంద్రాల వద్ద సూచికలు, వేగ నిరోధకాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. అధికారులతో కలిసి స్థానిక బి.వి. నగర్, కె.ఎన్.ఆర్. పాఠశాల, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తదితర ప్రాంతాల్లో పర్యటించి స్పీడ్ బ్రేకర్లు, సూచికల ఏర్పాటు ఆవశ్యకతను కమిషనర్ శనివారం పరిశీలించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల మార్గాల్లో వేగ నిరోధకాల ఏర్పాటుతో పాటు వాహనాలు నిదానంగా వెళ్ళాలి అన్న సూచికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని ఆధ్యాత్మిక ప్రాంతాలవద్ద ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా 'నో హారన్' సూచిక, ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ సూచికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఎఫ్.సి.ఐ. కాలనీ, బి.వి .నగర్ సచివాలయాలను కమిషనర్ సందర్శించారు. అక్టోబర్ 3 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో షెడ్యూలు ప్రకారము ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్.ఈ. సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవీ కుమారి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు

మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు కాలుష్యంతో విలవిల లాడుతున్నారని, అక్కచెరువుపాడు ప్రాంతంలో రూ.15 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణ పనులు మూడు నెలల్లో పూర్తి చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని ఆవాజ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని ప్రస్తుత మైనారిటీ గురుకుల పాఠశాల నుంచి అక్కచెరువుపాడు వరకు స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రఫీ, షేక్ రషీద్‌లు మాట్లాడుతూ అక్కచెరువుపాడులో నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు 3 నెలల్లోగా పూర్తి చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు ఇతర మైనారిటీ సంఘాలతో కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామన్నారు. స్కూటర్ ర్యాలీ అనంతరం అక్కచెరువుపాడు లోని నిర్మాణంలో ఉన్న గురుకుల పాఠశాల భవనాన్ని ఆవాజ్ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 15 కోట్ల విలువ మైనారిటీ గురుకుల పాఠశాల పనులను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని 70 శాతం పని పూర్తి అయిన గురుకుల పాఠశాలలను పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు..మైనారిటీ జిల్లా నాయకులు జియావుల్ హక్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసింహ మాట్లాడారు. కార్యక్రమంలో ఆవాజ్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నజీర్ భాష, సయ్యద్ మీరా జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ రవూఫ్, షేక్ ఫయాజ్, ఎస్ కే చాంద్ బాషా, రూరల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాజెక్టు వలేటివారి పాలెం 2 సెక్టార్ ఉప్పలపాడు గ్రామ అంగన్‌వాడీ సెంటర్లో సిడిపిఓ శర్మిష్ఠ అధ్యక్షతన శనివారం గాంధీ జయంతి ముందస్తు వేడుకలు జరిపించారు. సిడిపివో శర్మిష్ఠ , సూపర్వైజర్ సునీత ,ఎడబ్యుడబ్యు జయలక్ష్మి,అరుణ,, సర్పంచ్ వి వెంకటేశ్వర్లు , గర్భిణులు, బాలింతులు పాల్గొన్నారు.

కందుకూరులో 'స్వచ్ఛత' కార్యక్రమాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో వివిధ వార్డుల్లో ప్రజల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలు, శ్రమదానం శనివారం నిర్వహించారు. కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిం చారన్నారు. గుణ్ణం కట్ట వద్ద నాగార్జున స్కూల్ విద్యార్థులు పురపాలక సంఘ కార్మికులు సచివాలయ సిబ్బంది సహకారంతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించబడింది.. ప్రజల భాగస్వామ్యం అంటే ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుంటుందని కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు.

గర్భిణులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాజెక్ట్ వలేటివరి పాలెం -2 సెక్టార్ పోషణ మాసోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా చెర్లోపల్లి అంగన్‌వాడీ సెంటర్లో సిడిపిఒ శర్మిష్ఠ అధ్యక్షతన పోషకాహార అవశ్యకతను గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు మనం తీసుకునే ఆహారం లో చేర్చాలని తెలియ పరిచారు. సిడిపిఒ శర్మిష్ఠ , సూపర్‌వైజర్ సునీత, ఎ డబ్యు డబ్యు రమాదేవి, రాధ పాల్గొన్నారు.

ఉలవపాడులో రక్తదానం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల కేంద్రం మైన ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం లో శనివారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి సూపరెంటెంట్ డాక్టర్ ఎం ఐశ్వర్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి పాల్గొని రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని రక్త దానం ఇచ్చారు. రక్తదానం ఇచ్చిన వారికి ఉలవపాడు గ్రామస్తులు పువ్వాడి వెంకటసుబ్బయ్య అన్న పూర్ణమ్మ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మీనారాయణ పండ్ల రసాలు అందజేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి డాక్టర్ ఐశ్వర్య కతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో ఎల్ చెంచమ్మ వైద్యశాల అభివద్ధి కమిటీ సభ్యులు అమ్మనుబోలు బ్రహ్మయ్య సామాజికవైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

గుడ్లూరు గుడ్లూరు మండలం పాజెర్ల సమీపంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు పేకాటరాయలను శనివారం అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న 70 వేల 500 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాములు తెలిపారు. పాజర్ల గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పేకాట శిబిరంపై మెరుపు దాడులు నిర్వహించారు. ఐదుగురిని పట్టుకొని అదుపులోకి తీసు కున్నారు. వారి దగ్గర ఉన్న నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కందుకూరు కోర్టులో హాజరు పరుచుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజలంతా భాగస్వాములు కావాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యర్థాలనుంచి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అక్టోబర్ 6వ తేదీ చలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నాలో ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపు ఇచ్చారు. సిఐ ఆధ్వర్యంలో అక్టోబర్ 1, 2 తేదీలలో చేపట్టిన జిల్లా జీబు జాత జయప్రదం చేయాలని కోరుతూ తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్, ఇందుకూరు పేట ఆటో స్టాండ్ ల దగ్గర శనివారం కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. రాజా, జిల్లా కమిటి సభ్యులు పిడుగు మురళి మాట్లాడారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, ఇందు కూరుపేట ఆటో యూనియన్ అధ్యక్షులు దయాసాగర్, హరిబాబు, శీనయ్య, చిన్నోడు, మౌల కమిటీ సభ్యులు వెంకటశేషయ్య, భాష, చిన్న ,రవి, కనకయ్య, యాసిన్, రఘు రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు తులసమ్మ, జయమ్మ, పాకం మంగమ్మ ఉన్నారు.



చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతన్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 18 వ రోజుకు చేరాయి. కందుకూరు టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొనసాగు తున్న దీక్షలకు వివిధవర్గాల ప్రజలు ప్రతిరోజూ తరలివచ్చి సంఘీభావం తెలుపుతున్నారు. శనివారం దీక్షలో ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం పాల్గొన్నారు. దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ లాయర్లు, వ్యాపారులు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మహిళలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు దీక్షా శిబిరానికి వచ్చి చంద్రబాబుకి మద్దతు తెలుపుతున్నారన్నారు. రోజురోజుకు ఆయనకు సంఘీభావం తెలిపే వారి సంఖ్య పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ చంద్రబాబుని అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నారన్నారు. దివి శివరాం మాట్లాడుతూ అప్పట్లో పులివెందుల ప్రాంతంలో వైఎస్ రాజారెడ్డి విచ్చలవిడిగా వ్యవహరిస్తూ, ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రత్యేకంగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని, ఆయన మనవడు జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం అదే బాటలో నడుస్తూ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకటసుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నాయకులు బండారు సోమరాజు, ఉమ్మనేని సుబ్బా రావు, బాలమురళి, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ రూబీ, షేక్ గౌస్ బాషా, షేక్ సలాం, బద్దిపూడి శిఖామణి మాని కొండ కొండయ్య, మాధవరావు, లక్ష్మీ నరసింహం వెంకటరమణయ్య, పాతలపల్లి శ్రీని వాసరాజు, ఎస్.కె రహమతుల్లా, మాదాల చిరంజీవి, సూరే వినోద్ కుమార్ రెడ్డి, ఆళ్ల హరి కష్ణారెడ్డి, కుర్రా శ్రీరాములు, చౌటూరి సుబ్బారావు, బొజ్జా శ్రీనివాసులు, ఎం మల్లికార్జున, కత్తి ప్రసాద్, కత్తి నారాయణ, కత్తి వెంకట్రావు, అబ్రహం, మహిళా నాయకులు కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని సుధారాణి, మానస, ద్రాక్షాయిని, రసూల్ బి ఉన్నారు.



కందుకూరులో..

బాబుతో నేను..

నారా చంద్రబాబునాయుడుకు మద్దతు కోరుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కందుకూరు సింహాద్రి నగర్‌లో ఆయన కరపత్రాలు పంచారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నిలిపిన చంద్రబాబుకు ప్రస్తుతం ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు నాయకులు పొన్నగంటి వెంకట్రావు, కల్లూరి వెంకటేశ్వర్లు, ఉన్నం కొండల రావు, దామా రాంబాబు, ఉప్పుటూరి విష్ణు, దివి శ్రీను, శ్రీరామ గురుమూర్తి, ద్రాక్షాయిని, నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, బత్తిన మాల్యాద్రి, పసుపులేటి శ్రీనివాసరావు, షేక్ సలాం , పులి నాగరాజు, చుండూరి శీను, ముచ్చు వేణు, జియావుద్దీన్, వెంకట సుధాకర్, నవులూరి మాలకొండయ్య ఉన్నారు.

పలుచోట్ల 'మోత మోగిద్దాం..!

నెల్లూరు : చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును శనివారం ఐదు నిమిషాల పాటు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 'మోత మోగిద్దాం.. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 72 చోట్ల గంటా నాదం, మోతమోగించే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయ వంతంగా నిర్వహించారన్నారు. నాయస్థానంలో చంద్ర బాబు నాయుడుకి న్యాయం జరుగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

నెల్లూరు రూరల్లో గంట మోగిస్తున్న ఎంఎల్ఏ శ్రీధర్‌రెడ్డి

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ముఠా గుట్టును నవాబుపేట పోలీసులు రట్టు చేశారు. శనివారం నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. విలాసాలకు, అల్ప సంపాదనకు అలవాటు పడి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి సారథ్యంలో జాతీయ రహదారి సమీపంలోని ప్రశాంతి నగర్ సెంటర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో 9 కేజీల గంజాయి, అనంతపురం జిల్లా, ముదిగుబ్బ మండలం, కొండగట్టు పల్లి గ్రామానికి చెందిన పటాన్ గుత్తి షేక్ షావలి, యెల్లటూరు సబీర, నగరంలోని మూలాపేట , ప్రియాంక స్కూల్ సమీపంలో ఉన్న షేక్ ఫైరోజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో మరికొంత సమాచారం తెలిసిందని, గంజాయి అక్రమంగా రవాణా, విక్రయం చేస్తున్న మరికొంత మంది పేర్లను తెలుసుకున్నామని, వారి త్వరలో పట్టుకొని న్యాయస్థానం ముందు నిలబెడతామన్నారు. ప్రతిభను కనపరిచిన నవాబుపేట సిఐ ఎం.బాబి,ఎస్ఐలు బి. శివప్రకాష్, ఎస్.ఎ.రహిమాన్, సిబ్బంది జి.వెంకటేశ్వర్లు, ఆర్.వి.రత్నం, ఎస్. సురేంద్ర బాబు, బి.మోహన్‌బాబు, ఎం.వేణు, బి.మస్తానయ్య, డి.శ్రీనిజలను అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

పావని వ్యాసాలు ప్రచురణ

ప్రజాశక్తి-కందుకూరు :అంతర్జాతీయ జర్నల్ స్కోపస్ పబ్లికేషన్స్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. పావని రచయితగా భాగస్వామి అయిన రెండు పేపర్లు ఒకేసారి ప్రచురితం కావడం తమ కాలేజీ సమర్థతకు తార్కాణంగా నిలుస్తుందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, డైరెక్టర్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ తెలిపారు. "యూజ్ అర్‌పిఎ ఇన్ సప్లయ్ మేనేజ్మెంట్, స్మార్ట్ ట్రాన్స్‌పోర్టేషన్ లాజిస్టిక్స్" టైటిల్ తో స్కోపస్ అనుబంధ పబ్లికేషన్ జర్నల్ ఆఫ్ హరిబిన్ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో ప్రచురితమైంది. ఎయిర్ లైన్ సర్వీసెస్, కొరియర్ వస్తువుల కదలికలను తెలుసుకోవచ్చని ఈ వ్యాసంలో డాక్టర్ పావని బందం వివరించింది. కరెంట్ లెర్నింగ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫ్యూచర్ అప్లికేషన్స్ ఆఫ్ ఓపెన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఛాట్ యాప్ ను విశ్లేషిస్తూ మరో వ్యాసాన్ని రూపొందించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా ఏ ప్రశ్నకైనా నేరుగా సమాధానాన్ని రాబట్టుకునే వీలుంటుందని పావని వెల్లడించారు.

డాక్టర్ కె పావని

పటిష్టంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

పొదలకూరు :ఐశ్వర్యం కన్నా ఆరోగ్యం ప్రధానమైందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దుగ్గుంట రాజుపాలెంలోని ఎంపిపి ఎస్ స్కూల్ ఆవరణంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ముఖ్యమంత్రి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచన చేస్తారే తప్ప ఆరోగ్యం గురించి పట్టించుకోరన్నారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లోకి 104 వస్తేనే రోగాలను చూపిం చుకునే వాళ్ళని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చాక ,తప్పనిసరిగా ప్రతి ఇంట్లో ఉన్న అందరినీ టెస్ట్ చేస్తూ వారికున్న రోగాలను గుర్తిస్తున్నారని తెలిపారు మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

పొదలకూరులో..

తోటపల్లిగూడూరు : జగనన్న ఆరోగ్య సురక్షతో నిరుపేదలకు మెరుగైన ఆరోగ్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబులు పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ఇసుక పాలెం సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. సురేంద్ర బాబు, శంకరయ్య గౌడ్ మాట్లాడారు. ఎంపిపి ఉప్పల స్వర్ణలత, ఎంపీటీసీ రాయపు సీనయ్య, తాని తిరు పతయ్య, పాకం ప్రవీణ్, తిరువళ్లూరు ఈశ్వరయ్య, ఆరోగ్య సురక్ష సర్వే వైద్య సిబ్బంది, తహసిల్దార్ లావణ్య, ఎంపిడిఒ హేమలత, ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న సురేంద్ర బాబు, శంకరయ్య గౌడ్

నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక కిసాన్ నగర్, రైతు బజార్ రోడ్, వేదాయపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు.

నిరసనలు.. నిర్బంధం..!

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ వారంలో జిల్లాలో నిరసన కార్యక్రమాలు వెల్లువెత్తాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా ఆ పార్టీ శ్రేణులు తీవ్రంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. మరో వైపు గత ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని ధర్నా చౌక్ ప్రాంతంలో తలపెట్టిన అంగన్‌వాడీల ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఇళ్లకు అర్ధరాత్రి సమయంలో వెళ్ళి నోటీసులు అందజేయడం, మహిళలను నిర్బంధించారు. దీనిపై రాజకీయవర్గాల్లో ప్రభుత్వంపై విమర్శలు వచ్చాయి. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 49 ఏళ్ల పూర్తయిన 50 ఏళ్లలో అడుగిడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్వర్ణోత్సవాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 21న హిందుపురంలో ప్రారంభించిన స్వర్ణోత్సవాల ప్రచార జాత సెప్టెంబరు 25న నగరానికి చేరింది. నగరానికి చేరుకున్న స్వర్ణోత్సవాల జాతకు జిల్లా యూటిఎఫ్ శాఖ ఘనంగా స్వాగతం పలికింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ విధానం అమలు చేసేందుకు రూపొందించిన చట్టాన్ని ఆమోదం తెలియజేయడాన్ని వ్యతిరేకిస్తూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం నిరసన కార్యక్రమాన్ని తెలియజేసింది.యానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే వరకు యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం సాగిస్తుందని ప్రస్తుత ప్రభుత్వానికి ఆ సంఘం నాయకులు హెచ్చరికలు చేశారు. సెప్టెంబరు 27వ తేదిన కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణల పేరుతో రకరకాల పేర్లతో విద్యుత్తు ఛార్జీలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోపడాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యాన నగరంలో నిరసన ర్యాలీ చేపట్టారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు హాజరైయ్యారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సిబిఐ అధికారులు అరెస్టు చేసిన తీరుకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. టిడిపి, జనసేన పార్టీల మధ్య పొత్తుపై అవగాహన కుదిరిన నేపథ్యంలో నగరంలోని జనసేన కార్యాలయానికి టిడిపి నాయకులు, టిడిపి కార్యాలయానికి జనసేన నాయకులు వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని పలు అభివృద్ధి పనులను ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఆత్మకూరు మండలం, చెర్లోయడవల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను, నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ భవనాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. తొలుత గ్రామంలోని ఆలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించారు.చెర్లోయడవల్లి గ్రామంలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రైతుల కోసం రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.17.67 లక్షలతో బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన అభివృద్ధి నిధులు, మండల పరిషత్ నిధులతో చెర్లోయడవల్లి గ్రామంలో రూ.14లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును, నాగులపాడు గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును,రూ.4.985 లక్షలతో నాగులపాడులో నిర్మించిన కల్వర్టు నిర్మాణాన్ని ప్రారంభించారు. రావులకొల్లు గ్రామంలో రూ.8 లక్షలతో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నిర్మించిన సైడు కాలువలను ప్రారంభోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికీఉపయోగపడే విధంగా గ్రామంలోనే ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా రైతులు గ్రామంలోనే తమకు అవసరమైన వ్యవసాయోత్పత్తులను పొందేలా రైతు భరోసా కేంద్రాలను, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు మరింత అందుబాటులోకి తెచ్చే విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పాడి రైతుల కోసం బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్ భవనాలను అందుబాటులోకి తెచ్చారన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను కూడా పూర్తి చేస్తున్నట్లు వివరించారు.ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీర్తిశేషులు మేకపాటి గౌతమ్ రెడ్డి చెర్లో ఎడవల్లి గ్రామం అంటే ఎంతో మక్కువ చూపించేవారని ఏది అడిగినా కాదు చెప్పేవారు కాదన్నారు. అలాంటి ఉన్నతమైన వ్యక్తి గౌతమ్ రెడ్డి అని అన్నారు. సచివాలయ పరిధిలోని చర్లో ఎడవల్లి , రావులకొల్లు , నాగులపాడు , నారంపేట , గ్రామాల ప్రజలు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్న లక్ష్మి, ఆర్‌డిఒ కరుణ కుమారి, ఎంపీడీఓ బజార్ ప్రవీణ్, అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, ఐవి రమణారెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాయుడు వేణుగోపాల్ రెడ్డి, బట్టే పాడు పీఏసీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్ గదులు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టక విద్యాభివృద్ధి కోసం పలు పథకాల ద్వారా రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, అలాంటి ముఖ్యమంత్రి బాటలో నడుస్తూ ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా దాతల సహాయ సహకారాలతో డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేస్తూ విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన మండల కేంద్రం లోని టిజిఎన్ ఉన్నత పాఠశాలలో ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా చింతగుంట చెన్నారెడ్డి, రాజమ్మ దంపతుల గౌరవార్థం వారి కుమారుడు చింతగుంట సుబ్బారెడ్డి, అనితల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మరింత అర్థమయ్యే రీతిలో డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఎడిఎఫ్ ద్వారా అమెరికాలో నివాసముంటున్న చింతగుంట సుబ్బారెడ్డి, అనితలు అందచేయడం జరిగిందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో 100 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో రానున్న రోజుల్లో ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా 100 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డాక్టర్ గుండాల సూర్య నారాయణరెడ్డి సహకారంతో ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం, సీడ్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.అంతకు ముందు డిజిటల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా నిల్చున్న విద్యార్థులను ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పలుకరిస్తూ ముందుకు సాగారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంల పని తీరు గురించి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి వీక్షించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అర్థమయ్యే విధంగా దశ్యరూపంలో డిజిటల్ క్లాస్ రూంలు పనిచేసే విధానంపై అందరికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుకు చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి, అమెరికాలో ఉంటున్న డాక్టర్ గుండాల సూర్య నారాణరెడ్డి సహకారంతో ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం, సీడ్స్ సంస్థలతో కలసి రెండు డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేయడం నందంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి సీడ్స్ సమస్త అధినేత రామిరెడ్డి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ , ఎంఇఒలు నజీర్ బాషా, చలపతిరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మెగా స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని రక్తదాతలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అభిరామ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రి నిర్వహణలో 18వ సారి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధంగా అభిరామ్ హాస్పిటల్స్ లో జరిగే ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

రైతులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని సోమరాజు పల్లి గ్రామంలో ఆక్వా రైతులకు ఉత్తమ దిగుబడులు సాధించేందుకు పలు రకాల పద్ధతులపై రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపెడ డిప్యూటీ డైరెక్టర్ శివరాజన్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగు చేస్తున్న రైతులు ఆక్వా కల్చర్ లో తక్కువ సమయంలో ఉత్తమ దిగుబడి లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు ఆక్వా సాగులో మేలుకువలు తెలుసుకొని సరైన సమయంలో పెట్టుబడి పెట్టి రైతులు నేరుగా అధిక ధరలకు సరుకును అమ్ముకోవచ్చు అని తెలిపారు. రైతులకు ఆక్వా సాగుపై మంచిపట్టు సాధించే విధంగా శిక్షణ తరగతులు నిర్వహిచమని తెలిపారు. ధలారులను మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు.అనంతరం జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ కె అయ్యప్పన్ మాట్లాడుతూ ఆక్వా రంగంలో వివిధ రకాల విభిన్న జాతుల గురించి వాటి యొక్క సాగు గురించి వివరించారు. అనంతరం ఐదు రోజులు శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లను అందజేసారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ టెక్నికల్ ఆఫీసర్ అంజయ్య, నాక్సా ఫీల్డ్ మేనేజర్ రవీంద్ర, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ హేమలత మరియు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష' క్యాంపు ప్రారంభం

ఉదయగిరిలో

ఇందుకూరుపేటలో

మర్రిపాడులో

సీతారామపురంలో

కావలిలో

ప్రజాశక్తి-సంగం: మండలంలోని అన్నారెడ్డి పాలెం జెడ్‌పి హైస్కూల్లో జరుగుతోన్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును అధికారులు ప్రారంభించారు. ఈ క్యాంపును జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ శనివారం పరిశీలించారు. క్యాంపులో ఏర్పాటుచేసిన వివిధ రకాల హెల్ప్ డెస్క్ లను పరిశీలించి..అమలవుతున్న తీరు గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ప్రజలు పొందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లచే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపునకు భారీ స్పందన వచ్చిందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకొచ్చేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ గోపి, వైసిపి నాయకులు రఘునాథరెడ్డి, ప్రసాద్ గౌడ్, ఇఒపిఆర్‌డి రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని శనివారం మండలంలోని సంగారెడ్డిపల్లి సచివాలయంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్య పరీక్షలులు చేయించుకుని ప్రభుత్వం అందిస్తున్న మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బసిరెడ్డి కష్ణారెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పానేం రమణయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బాలినేని మాబయ్య, ఎంపీటీసీ చప్పిడి వెంకటమ్మ, సర్పంచ్‌లు దుర్గం సంపూర్ణ, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గా ప్రసాద్, ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, తహశీల్దార్ ఎం.వి. సుధాకర్ రావు, వైద్యాధికారిని ఏ.స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన " జగనన్న ఆరోగ్య సురక్ష "పథకాన్ని ప్రజలు అందరు ఉపయోగించు కోవాలని కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు వారి, వారి గ్రామాల్లో పేదలకు అందు బాటులో ఉండి, సహకరించి, పథకాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "ప్రతిపక్ష నాయకులందరు " కళ్లు లేని కబోధులని " వారికి తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివద్ధి పథకాలేవీ కనపడవని అన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు కనమర్ల పూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, షాహుల్ హమీద్, దామిశెట్టి సుధీర్ నాయుడు, బండారు మహేష్ నాయుడు, పొనుగోటి అనురాధ,కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నాగనగారి శ్రీనివాసులు,నాయుడు రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని డేవిస్‌పేట ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, 15రకాల వైద్య పరీక్షలు 105 రకాల మందులు, సూచనలు, సలహాలు ఇవ్వడం ఈ కార్యక్రమలక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో డేవిస్ పేట నాయకులు మేనాటి ప్రసాద్ రెడ్డి, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ నాగేంద్రబాబు, ఇఒపిఆర్‌డి వసుంధర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని ఇర్లపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరంలో నారాయణ హాస్పిటల్ నుంచి ఊపిరితిత్తులు, మహిళలకు ప్రత్యేక స్పెషలిస్టు మహిళా డాక్టర్లు, కంటి పరీక్షలు, బీపి, షుగర్ పలు రకాలు వైద్యపరీక్షలు నిర్వహించారన్నారు.వైద్య పరీక్షలు అనంతరం 172రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఆరోగ్యసురక్ష పథకంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు యాదవ్, పెగళ్లపాడు సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఏపీలిగుంట ఎంపీటీసీ హాజరత్ రెడ్డి, తహశీల్దార్ ఆనందరావు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ మస్తాన్ ఖాన్, దుద్దుగుంట జయ రామిరెడ్డి, నాగేశ్వరరావు, స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదని ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని శకునాలపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ప్రారంభ మైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యఆరోగ్య సిబ్బంది. వలంటీర్లచే ఇంటింటా సర్వే నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులచే వైద్యసేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు అందజేయడం. అభినంద నీయమన్నారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజారోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని అమలు చేశార న్నారు. ప్రజా సంక్షేమానికి పాటుప డుతున్న సీఎం జగన్ ను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. డ్వామా పీడీ వెంకట్రావు శిబిరాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జీ.ఓబులరెడ్డి, సర్పంచులు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, ఎంపీటీసీ కాకు విజయమ్మ, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, వైద్యాధికారిణి శివకల్పన, డీటీ పజిహ ఈఓ పిఆర్‌డి మల్లికార్జున, మండల జెసిఎస్ అధ్యక్షులు కష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను బోగోలు మండలం జక్కపల్లి గూడూరు, ఎబి కండ్రిగ గ్రామాల సచివాలయాల్లో శనివారం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న వైద్య ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరూ ఉపయోగించ కోవాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, డాక్టర్లు ప్రవీణ్ ,ప్రశాంతి, సీమ తపస్సు, నెల్లూరు వైద్య స్పెషలిస్టులు జేపీ గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైస్కూల్‌ను సందర్శించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హైస్కూల్‌ను శ్రీహరికోట శాస్త్రవేత్తలు సందర్శించారు.ఈ సందర్భంగా అక్టోబర్ ఐదో తేదీన స్కూల్‌లో జరిగే భారత అంతరిక్ష వారోత్సవాల నిర్వహణపై హెడ్ మాస్టర్ బుజ్జయ్యతో మాట్లాడారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ రాజు నాయక్ మాట్లాడుతూ అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు జరిగే భారత అంతరిక్ష వారోత్సవాలను విజయ వంతం చేయాలని తెలిపారు. విద్యార్థులకు భారత అంతరిక్షం వలన కలిగే ఉపయోగాలు గురించి, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ కేంద్రం క్యూరేటర్ సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణం అంబికా మెడికల్ నిర్వాహకులు, సంయుక్త సేవా సంస్థ సభ్యులైన మామిడి నితిన్ కుమార్ – నిఖిల దంపతుల కుమారుడు హన్విత్ రెండో పుట్టిన రోజుసందర్భంగా బుడంగుంట గిరిజన ప్రాంతంలో 100 మందిపేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, దాతలు మామిడి.నితిన్ కుమార్ – నిఖిల దంపతులు, లలిత కుమారి పాల్గొన్నారు.

శాంతి భద్రతలు కాపాడాలి

ప్రజాశక్తి-కావలి: వార్షిక తనిఖీలో భాగంగా శనివారం ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి పట్టణంలో తనిఖీలు నిర్వహిం చారు. కావలి పట్టణంలోని పోలీస్ అధికారుల పనితీరు,పెండింగ్, కేసులు,యాక్సిడెంట్ కేసుల పైనకూడా అయన ఆరాతీశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కావలి డివిజన్ పరిధిలోని అధికారులు అందరికీ ఉందన్నారు. రోడ్ యాక్సిడెంట్లు పై కూడా ప్రత్యేక దష్టి పెడుతు న్నట్లు చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ ను నియంత్రి స్తామన్నారు.పోలీస్ కానిస్టేబుల్ సిబ్బందిని పెంచుతామని చెప్పారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి ఎన్.వెంకట రమణ, ఒకటో పట్టణ సిఐ కొండవీటి శ్రీనివాసులు, టూ టౌన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కావలి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం , కావలి నియోజక వర్గ టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని టిడిపి కుటుంబసభ్యులతో 17వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా మాలెపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నిం చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్యోతి బాబురావు,ఉప్పాల శ్రీనివాసులు, షేక్. ఖాదర్ బాషా (ఇట్టు), దేవకుమార్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, అన్నపూర్ణ శ్రీను, గోసు రవి యాదవ్, ఎన్. శ్రీని వాసులు, చిట్టాబత్తిన మాల్యాద్రి. తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి: పెత్తందారుల నుంచి పేదల భూములను కాపాడాలని బండగానిపల్లి ఎంపిటిసి కాకు విజయమ్మ, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య శనివారం శకునాలపల్లి గ్రామంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజ్జంపల్లి, కష్టారెడ్డిపల్లి గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయడంతో ఆ భూముల్లో సాగు చేసి జీవనం సాగిస్తున్నారన్నారు.కొంతమంది పెత్తందారులు పేదలకు పంపిణీ చేసిన భూములను శ్మశానానికి కావాలని ఇబ్బందులు పెడుతున్నా రన్నారు. పెత్తందారుల నుండి పేదలకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

మృతుని కుటుంబానికి ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిల్ కొండా యుగలక్ష్మి ఇటివల మతి చెందడంతో వారి కుటుంబసభ్యులను శనివారం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.12వ వార్డులోని కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి భర్త, వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కౌన్సిలర్ మతి చెందడం బాధాకరమని, అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

బెల్ట్ షాపులతో ఇబ్బందులు..

బెల్ట్ షాపులు వద్దంటూ మహిళలు ఆందోళన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరులో మద్యం బెల్ట్ షాపులు తొలగించే చర్యలు తీసుకోవాలంటూ శనివారం సచివాలయం వద్ద గ్రామస్తుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్ట్ షాపులకు పోలీసులు, సెబ్ సిబ్బంది సహకరిస్తున్నారంటూ గ్రామస్తుల ఆరోపణలు చేశారు. పుట్ట గొడుగుల్లా బెల్టు షాపులుగ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలతో కష్ణంరాజు పల్లి, తూర్పు బోయమడుగులలో తెల్లవారక ముందే మందు బాబుల చిందులు వేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిండికేట్ గా మారిన మద్యం వ్యాపారులు

అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీనికి తోడు పోలీసులు కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదు గ్రామాల్లో మద్యం విక్రయాలు గుట్టు చప్పుడు కాకుండా మద్యం జోరు ఎక్కువగా ఉందాని వాపోయారు. బ్రాండెడ్ మద్యాన్ని కల్తీ చేస్తూ మద్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా అమ్మేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరుపుతున్న వ్యక్తులను పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయగ గుట్టు చప్పుడు కాకుండా మద్యం విక్రయాలు జరుగుతునట్లు తెలుస్తోంది. అధికారులు తనిఖీలు చేయక పోవడమే ఇందుకు కారణమని ప్రజల నుంచి విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నామకర్ధంగా వచ్చి తూతూ మంత్రంగా తనిఖీ చేసి ఏమి దొరకలేదని స్టేట్మెంట్ తీసుకొని వెళ్లిపోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా ఒక్కో బాటిల్ పై 10నుంచి 20 రూపాయల అదనంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే ఆసరాగా తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ను బట్టి 50 నుంచి 60,70 రూపాయల కి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. మొత్తంగా బెల్ట్ షాపుల నిర్వహణ చట్ట విరుద్ధమైనప్పటికీ అటు ఎక్సైజ్ అధికారులు , పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరించడంతో పల్లెల్లోనూ మద్యం వ్యాపారం అనేది మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఈ విధంగా మద్యం విక్రయాలు చేస్తూ మందుబాబుల జేబులు ఖాళీ చేస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విరువూరు గ్రామస్తులు కోరారు.

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

నిరసన దీక్షను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ సోమవారం ఉదయగిరి పట్టణంలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న శని వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి ఛైర్మన్ చెంచల బాబులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

శ్రీ కోదండరామస్వామి దేవాలయం
విక్కిరాలపేట (గ్రా), కందుకూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.

e-Procurement Tender

NIT No.P1/COE/523/2023-54 Date:04-07-2023

దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

వసతి గృహంలో పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని రేవూరలో బీసీ బాలికల వసతిగహాన్ని శనివారం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరిశీలిం చారు.వార్డెన్ మల్లీశ్వరి, విద్యార్థులను వసతిగహ పరిస్థితులు, విద్యార్థులను ఎలా చదువుతున్నారంటూ అడిగి తెలుసుకుని బాగా చదువు కోవాలని సూచించారు. వసతిగహం నిర్మాణం జరిగి అనేక సంవత్సరాలు కావడంతో ప్రస్తుతం దెబ్బతిని ఉందని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని వారు కోరడంతో వెంటనే వసతిగహానికి అవసరమైన సదుపాయాలు గురించి నివేదిక అందచేయాలన్నారు. 3న కలెక్టర్ తో సమీక్షలో ఈ విషయమై చర్చించి భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న లాయర్

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి: రెండు రోజులక్రితం భోపాల్ లోని ఉజ్జయినిలో బాలికపై గ్యాంగ్ రేప్ జరిగి, రోడ్లవెంట ఆ పాప 8 కిలో మీటర్ల దూరం .., అరకొర దుస్తులతో తీవ్రంగా రక్తమో డుతూ సాయంకోసం దీనంగా అరుస్తూ, నడవలేకనడుస్తుంటే, మాన వత్వం ఏ కోశానా లేని అక్కడి ప్రజలు ఆ పాప మొర విన కుండా, తలుపులే సుకోవడమో, తరిమివేయడమో చేసి " ప్రేక్షకుల్లా మిగిలి పోవడం " మానవత్వానికి మాయని మచ్చ అని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద పేర్కొన్నారు. సి సి కెమెరాల్లో ఈ ఘోరాన్ని చూసిన పోలీసులు ఆపాపకు వస్త్రాన్ని కప్పిఆస్పత్రికి తరలించారు. మహిళాలోకం ' కలిసికట్టుగా పని చేయడానికి ముందుకు రావాలని"కావలి ఉమెన్ ఫోర్స్" పిలుపునిస్తుందని శారద పేర్కొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడం అత్యంత ధారుణం. శనివారం పట్టణంలోని తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుపై తప్పుడు కేసు బనాయించిఆయన అవినీతి చేసారని చెప్తే ప్రజలు నమ్మేస్తారని అనుకుంటున్నారు.చంద్రబాబుకి మద్దతుగా ఆత్మకూరు పట్టణంలోని మోత మోగిద్దం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య , చంద్రా వెంకట సుబ్బానాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

మోత మోగించిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-కావలి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నారా బ్రాహ్మణి పిలుపు మేరకు శనివారం కావలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలోటిడిపి కార్యాలయం వద్ద అత్యధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీశ్రేణులతో "మోతమో గిద్దాం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాత్రి 7.00 నుంచి 7.05 నిమిషాల వరకు తాడేపల్లి ప్యాలస్‌కు వినపడేలా విజిల్స్, బైక్ హారన్‌లు, పళ్లాల ధ్వనులతో మారుమో గించారు. ఈసందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 2024లో అధికారంలోకి రాలేనని చంద్రబాబు నాయుడు కి అవినీతి మరక అంటించి, అక్రమంగా జైలులో ఉంచి, తన శాడిజాన్ని నిరుపించుకున్నాడన్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, వైసిపి వారికి మోత మోగించడం ఖాయమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సంగం, గాంధీజన సంఘం, జెండాదిబ్బ టీడీపి నాయకులు షేక్ బాబు, గణేష్ నాయుడు, కృష్ణ ,వేణు బాలు, ఫయాజ్, ఆసీఫ్, రషీద్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలో టిడిపికార్యాలయం నుంచి మోత మోగిద్దాం 'కార్యక్రమాన్ని బీద గిరిదర్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు 'మోత మోగిద్దాం' కార్యక్రమం చేపట్టారు. అల్లూరు మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఇళ్లలో ఉన్న వారు గంటలు, ప్లేట్లు, విజిల్స్ కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. వాహనాలతో రోడ్లపై ఉన్న వాళ్లు హారన్ కొడుతూ చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో...
I.A.No.323/2022
O.S.No.57/1998

Between:
1) కందికట్టు రఘురామయ్య (died) Rep, by his LRs
2) కందికట్టు వసంతవీరకుమారి (died) Rep, by her LRs
3) కందికట్టు సురేష్ – పిటిషనర్లు

Vs

1) తన్నీరు వెంకటనరసయ్య (died) Rep, by his LRs
2) తన్నీరు వెంకటేశ్వర్లు (died) Rep, by his LRs
3) తన్నీరు పద్మ
4) తన్నీరు కల్పన
5) తన్నీరు కవిత – రెస్పాండెంట్లు

To,
R.4) **తన్నీరు కల్పన, D/o తన్నీరు వెంకటేశ్వర్లు,** హిందూ, వయస్సు సుమారు 33 సం॥లు.
R.5) **తన్నీరు కవిత, D/o తన్నీరు వెంకటేశ్వర్లు,** హిందూ, వయసు సుమారు 31సం॥లు. ఇద్దరి అడ్రస్: ఆత్మకూరు (గ్రామం & మండలం) శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

అనువారికి,
పైనంబరున పిటిషనర్ మీపై ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసుకొని యున్నందున 4, 5 రెస్పాండెంట్లు ఐన మీకు అనేక దఫాలుగా బత్తాలు కట్టిన, మీరు నోటీసులు తీసుకొనకుండా ఉన్నందుకు, మీకు నోటీసు నిమిత్తం **తే16-10-2023**దికి పైకోర్టులో వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం పగలు **10.30 గంటలకు** పైకోర్టులో మీరుగాని, మీవకీలు ద్వారాగాని హాజరై, మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీపరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా: **తే16-10-2023ది.**

ఇట్లు,
జె.శ్రీదేవి, అడ్వకేట్, కావలి.